క్లుప్తంగా

'ఓబీసీలకు' రిజర్వేషన్ కల్పించాలి

తెయూ(డిచ్‌పల్లి): జనాభాకు తగ్గట్టు ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా బిల్లులో ఓబీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం అప్రజాస్వామికమన్నారు. ఈ విషయమై స్పష్టమైన వైఖరి తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సంఘ ప్రతినిధులు కార్యదర్శి కృష్ణ ప్రకాష్, ఆదర్శ్, శ్రీనిత్ పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌పై అవగాహన



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గతంలో ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం డీఎల్‌పీవో నాగరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ.. వ్యక్తిగత ఇంటి ప్లాటు కలిగిన వారు రూ.1000, వెంచర్ యజమానులు రూ.10 వేలు చెల్లించి ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న వారి వివరాలు గ్రామాల వారిగా వచ్చాయన్నారు. త్వరలోనే ప్రభుత్వం చెప్పిన విధంగా నిర్దేశిత ఫీజు చెల్లించి ప్లాటును క్రమబద్ధీకరించుకోవాలని ఆయన సూచించారు. ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు, స్థానికులు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు..

నడిపల్లిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గులను డీఎల్‌పీవో నాగరాజు, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ రజత్ పాల్గొన్నారు.

స్టేట్ హాకీ అకాడమీకి ఎంపిక



సిరికొండ: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ స్టేట్ హాకీ అకాడమీకి తూంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ నాగేష్ బుధవారం తెలిపారు. గత నెలలో వనపర్తి హాకీ అకాడమీలో నిర్వహించిన ఎంపిక పోటీలలో ప్రతిభ కనబర్చిన తోయేటి లోకేష్, మాలావత్ అఖిల్‌లు స్టేట్ అకాడమీకి ఎంపికయ్యారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను సర్పంచ్ బాలమణి మల్లేష్, ఎంపీటీసీ లింగం, హెచ్‌ఎం రాములు, ఎస్‌ఎంసీ చైర్మన్, వీడీసీ సభ్యులు అభినందించారు.

అభివృద్ధి పనుల్లో జాప్యం చేయొద్దు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): గ్రామాల్లో ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని జెడ్పీ సీఈవో గోవింద్ నాయక్ సూచించారు. మండలంలోని సిర్‌పూర్ గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి, పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం సిర్‌పూర్ కోటను సందర్శించి, అభివృద్ధి పనుల వివరాలను సర్పంచ్ ముత్యంరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో లింగం నాయక్, సర్పంచ్ ముత్యంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

ప్రశంసాపత్రం ప్రదానం



ఖలీల్‌వాడి: జిల్లా కోర్టులోని మెగా లోక్‌అదాలత్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సాయిశ్యామ్‌కు బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, డీఎల్‌ఎస్ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

సిరికొండ: మండల కేంద్రంలో బుధవారం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది ఆవులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను, నట్టల నివారణ మాత్రలను వేశారు. మండల పశు సంవర్ధకశాఖ అధికారి బాబురావు, వీడీసీ చైర్మన్ సంతోష్, సిబ్బంది చంద్రశేఖర్, సతీష్ పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా వైకుంఠధామాలు

- నగరంలో నెలక్రితం మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం
- ఇప్పటికీ వాడుకలోకి రానివైనం





వర్నిరోడ్‌లో ఇటీవల ప్రారంభించి, తాళం వేసిన వైకుంఠధామం

నిజామాబాద్‌నాగారం: నగరంలో పాలకవర్గం అత్యంత ప్రతిష్టాత్మకంగా వైకుంఠ ధామాలు నిర్మించారు. రూ.కోట్లు ఖర్చు పెట్టి ఏడాది పాటు పనులు చేపట్టి పూర్తి చేశారు. నెలక్రితం రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖమంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అయినా వీటిని వాడుకలోకి తేవడం లేదు. దీంతో నగర ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నానా అవస్థలు పడుతూ వేరే ప్రాంతంలో చేయడానికి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

నగరంలో మూడు వైకుంఠ ధామాలు..

నిజామాబాద్ నగరంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా మాడ్రన్ వైకుంఠధామాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నగరంలోని దుబ్బ ప్రాంతంలో రూ. 8.5కోట్లు, వర్నిరోడ్‌లో రూ. 3.5కోట్లు, అర్సపల్లిలో రూ. 3.5కోట్లు నిధులతో వైకుంఠధామాల నిర్మాణ పనులు చేపట్టారు. పనులు పూర్తి చేసి అందంగా తీర్చిదిద్దారు. ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు జరపుకోవడానికి వస్తే ఎలాంటి ఇక్కట్లు, అవస్థలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో వీటిని నిర్మించారు. ప్రశాంతమైన వాతావరణం ఉండేలా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేశారు.

తాళాలు వేశారు..

నగరంలోని మాడ్రన్ వైకుంఠధామాలను మంత్రి కేటీఆర్ ప్రారంభించిన వెంటనే అధికారులు వాటికి తాళాలు వేశారు. దీంతో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు జరపడానికి ఆస్కారం లేకుండాపోయింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధు లు, అధికారులు స్పందించి, వైకుంఠధామాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

అనుమతించడం లేదు..

మా 15వ డివిజన్‌పరిధిలో అర్సపల్లిలో వైకుంఠధామాన్ని నిర్మించారు. మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించి నెల రోజులు గడిచిపోయింది. అయినా ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేసుకోవడానికి అనుమతించడం లేదు. దీంతో మళ్లీ గతంలో మాదిరిగానే నానా అవస్థలు పడుతూ రోడ్లపైన, ముళ్లకంచల్లో అంత్యక్రియలు చేసుకుంటున్నాం. ఎమ్మెల్యే, అధికారులు స్పందించి వైకుంఠధామాలను వాడులోకి తేవాలి.

–రమేష్, మాజీ సైనికుడు, 15వ డివిజన్

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మోడల్ స్కూల్స్ హాస్టల్ సిబ్బంది

ఖలీల్‌వాడి: పెండింగ్‌లో ఉన్న మోడల్ స్కూల్స్ హాస్టల్ సిబ్బంది వేతనాలను వెంటనే చెల్లించి, కనీస వేతనాలు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ హాస్టల్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. సుధాకర్ మాట్లాడుతూ.. నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో సిబ్బంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలను విడుదల చేసి ప్రతి నెల మొదటి వారంలో వేతనాల అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని మోడల్ స్కూల్ హాస్టల్స్‌కు స్కావెంజర్ పోస్టులను మంజూరు చేయాలన్నారు. హాస్టల్ నిర్వహణ బాధ్యతలను కేజీబీవీ ఎస్‌వోల నుంచి రిలీవ్ చేసి, మోడల్ స్కూల్ కేర్ టేకర్లకు అప్పగించాలన్నారు. హాస్టల్స్ సిబ్బందికి వీక్లీ ఆఫ్ అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. మోడల్ స్కూల్ హాస్టల్స్ సిబ్బంది ప్రశాంతి, సుజాత, స్వరూప, మానస, సుచేంద్ర, సునంద, శైలజ, శిరీష, పద్మ, శాంతి, శారద, హారిక, సుకన్య, గంగామణి, కమల, లత పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని శంకర్ భవన్ పాఠశాలలో బుధవారం సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి మేయర్ నీతూకిరణ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఎప్పటి కప్పుడు కంటి పరీక్షలు చేసుకొని చూపు తగ్గకుండా జాగ్రత్త పడాలన్నారు. వైద్య సిబ్బంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఆప్తాల్మాలోజిస్ట్ శ్రీకాంత్, రాజేంద్ర, రవిగౌడ్, పాఠశాల తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సంఘం ఆధ్వర్యంలో నగరంలో నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్షులు ప్రమోద్, నాయకులు పోశెట్టి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి చేయూత



విరాళం అందజేస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: నగరంతోపాటు అనేక ఆలయాల అభివృద్ధికి ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్‌గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూతనందిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం నగరంలోని గోనెరెడ్డి కిసాన్ రాంమందిర్‌కు రూ.లక్షను ఆయన విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, సేవ చేయడంలోనే తమ కుటుంబ సభ్యులందరం సంతోషంగా ఉన్నామని తెలిపారు. భవిష్యత్‌లో అర్బన్ నియోజకవర్గంలోని పురాతన ఆలయాలను గుర్తించి అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ప్రజలు భక్తి మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు ధన్‌పాల్‌ను సన్మానించారు. కమిటీ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అంతరెడ్డి హరీష్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎల్లాని గంగారెడ్డి, రవి, రాజారెడ్డి, సంపత్‌రెడ్డి ఉన్నారు.

టేకు దుంగల పట్టివేత



సిరికొండ: సిరికొండ అటవీ రేంజ్ పరిధిలోని గుడిలింగాపూర్ వెస్ట్‌బీట్‌లో ఫుట్ పెట్రోలింగ్ చేస్తుండగా కంపార్ట్‌మెంట్ నెంబర్ 487లో 20 టేకు దుంగలు కనిపించడంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ఆర్వో ఎంవీ నాయక్ బుధవారం తెలిపారు. టేకు కలప ఉన్న చోట ఎవరు లేకపోవడంతో తూంపల్లి సెక్షన్ అధికారి గంగారెడ్డి, బీట్ ఆఫీసర్ నగేష్, బేస్ క్యాంపు సిబ్బంది నరేందర్ ఆధ్వర్యంలో వాటిని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. వాటి విలువ రూ.22వేలు ఉంటుందని ఎఫ్ఆర్వో తెలిపారు.

సంక్షిప్తం

గుండెపోటుతో జీపీ కార్మికుడి మృతి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ గ్రామానికి చెందిన ఎలక్ట్రిషియన్, పంచాయతీ కార్మికుడు షేక్ హైమద్ పాష (44) గుండెపోటుతో బుధవారం మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను సర్పంచ్ భరత్ కుమార్, ఎంపీటీసీ శ్రావణ్‌కుమార్, ఇతర నాయకులు పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు

సిరికొండ: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్ర లేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ యెన్నం రాజారెడ్డి బహుమతులను అందజేశారు. పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులున్నారు.

నిధుల ప్రొసీడింగ్ అందజేత

ధర్పల్లి: మండల బంజారా కమిటీ భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధుల ప్రొసీడింగ్ పత్రాన్ని బంజారా నాయకులకు బుధవారం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అందజేశారు. బంజారా నాయకులు బాజిరెడ్డి గోవర్ధన్‌ను సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు రవి, గంగారం నాయక్, నోసీ లాల్, బిక్య, కృష్ణ ఉన్నారు.

ముదిరాజుల ఐక్యతకు కృషిచేయాలి

ధర్పల్లి: ముదిరాజుల ఐక్యతకు కృషి చేసి, సంఘం అభివృద్ధికి తోడ్పడాలని సంఘ ప్రతినిధులు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో బుధవారం పూర్వపు ముదిరాజ్ కమిటీ సభ్యులను ముదిరాజ్ పెద్ద సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘ ప్రతినిధులు కర్నాల పెద్ద బాలయ్య, సాయిలు, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 'చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లు' ప్రవేశపెట్టడంలో ఎమ్మెల్సీ కవిత కృషి ఫలితమేనన్నారు. ఎంపీటీసీ కచ్చకాయల అశ్విని, పార్టీ నాయకులు ఉన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

ఇందల్వాయి: మండలంలోని త్రయంబక్‌పేట్ తండాలో బుధవారం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఎంపీపీ రమేష్ నాయక్ భూమిపూజ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు సీతారాం,రఘు,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని అసద్‌బాబా నగర్ ముస్లిం స్మశాన వాటికలో బుధవారం గుర్తు తెలియని ముస్లిం అనాథ శవానికి 4వ ఠాణా పోలీసుల అనుమతితో బుధవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ, జమాతే ఇస్లామిహింద్, మూమెంట్ ఫర్ పీస్ - జస్టిస్ సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు, ఠాణా సిబ్బంది పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో మైక్‌సెట్ వితరణ

ఖలీల్‌వాడి: నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని గణపతి మండపానికి బుధవారం ఆస్పత్రి ఇన్‌చార్జి నర్సింగ్ సూపరింటెండెంట్ పార్వతి రూ.30వేలు విలువ చేసే మైక్‌సెట్, సౌండ్ బాక్స్‌ను విరాళంగా అందించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్‌కుమార్, అరుణ, భారతి పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



నిజామాబాద్ సిటీ: నగరంలో బుధవారం వంజరి సంఘం ఆధ్వర్యంలో ఎస్సెస్సీలో ఉత్తమ మార్కులు సాధించిన వంజరి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసినట్లు వంజరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాస్టర్ వంజరి శ్రీనివాస్ తెలిపారు. 12 మందికి బాలికలకు రూ.10వేలు చొప్పున చెక్కులను అందజేసినట్లు తెలిపారు. నాయకులు కాలేరు గడ్డం శ్రీనివాస్, మాయావర్ సాయిరాం, గోపాల్ శ్రీనివాస్, పెటేరీ రాజు, ట్రస్ట్ సభ్యులు మాస్టర్ శంకర్, భూమయ్య, గంగోని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాసర మున్నూరుకాపు సత్రానికి విరాళం

నిజామాబాద్ సిటీ: నిర్మల్ జిల్లా బాసరలో మున్నూరుకాపు సంఘం సత్రం నిర్మాణం కోసం నగరానికి చెందిన పలువురు విరాళాలు అందజేశారు. ముబారక్ నగర్ మాజీ సర్పంచ్ క్యాతం హన్మండ్లు రూ. 51వేలు, క్యాతం రమేశ్ వ్యాపారవేత్త రూ. 1,01,116లు, నకిడి సంతోష్ వ్యాపారవేత్త గూపన్‌పల్లి రూ. 51, వేలు విరాళాలు అందజేసినట్లు సంఘ ప్రతినిధులు రోళ్ల రమేశ్ తెలిపారు.

సన్మానం..


నిజామాబాద్‌నాగారం: నగరంలో బుధవారం తెలంగాణ పవర్ డిప్లొమా అసోసియేషన్ నిజామాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ బీసీ రెడ్డిని సన్మానించారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తోట రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, సుమిత, మూర్తి, బల్ల శ్రీనివాస్, రాజేశ్వర్, బాలచందర్, నాయిని కృష్ణ, భరత్‌కుమార్, కిషోర్‌కుమార్, గంగాధర్ పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ మద్దతు



తెయూ(డిచ్‌పల్లి): టీయూ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నిరసన దీక్షలకు వర్సిటీ ఎన్‌ఎస్‌యూఐ నాయకులు బుధవారం మద్దతు తెలిపారు. క్యాంపస్‌లోని లా కాలేజ్ వద్ద ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తమ నిరసన కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యూఐ టీయూ అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ.. ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌ఎస్‌యూఐ నాయకులు మహేశ్, రాజేందర్, శివకుమార్, ఔట్‌సోర్సింగ్ యూనియన్ నాయకులు సురేశ్, బీకోజీ, సుధీర్, రమేశ్, నవీన్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




సుభాష్‌నగర్: మధ్యాహ్న భోజన(ఎండీఎం) కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు నగరంలో బుధవారం నుంచి ఎండీఎం కార్మికులు రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ పార్కు నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ఓమయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎండీఎం కార్మికులకు మాట ఇచ్చి తప్పడం వల్లే సమ్మెకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించి సమ్మె నివారణకు కృషి చేయాలని, లేకుంటే సమ్మెను కొనసాగిస్తామని స్పష్టంచేశారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయమ్మ, చక్రపాణి, కార్మికులు నాగలక్ష్మి, గంగమణి, విజయ, సాయి లత, బాలరాజు, రాధా తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు





తాళ్లరామడుగులో అన్నదానం చేస్తున్న భక్తులు.. నగరంలో పూజలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు



శుభం కరోతి కల్యాణ గణపతి ఆలయంలో పండ్లతో అలంకరణలో స్వామివారు



బోర్గాం(పి)లో పూజలు చేస్తున్న భూపతిరెడ్డి



హిందూ నవయువత గణేష్ మండలి వినాయకుడు

సిరికొండ/నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ సిటీ/మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం పలు గణేశ్ మండళ్ల వద్ద భక్తులు, మండలి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని శ్రీ శుభం కరోతి కల్యాణం గణపతి ఆలయంలో స్వామివారిని వివిధ రకాల పండ్లతో అలంకరించారు. సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామంలో శ్రీకృష్ణ యాదవ యూత్ కమిటీ వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. నగరశివారు బోర్గాం(పీ) శ్రీలక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో గణపతి మూలసహిత ధన్వంతరి హోమము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. 5వ డివిజన్‌లో బాలభారత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటుచేశారు. అంతకుముందు గణేష్ మండలి వద్ద మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. నాందేవ్‌వాడలోగల ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన గణనాథుడికి జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



హమాల్‌వాడి చౌరస్తాలో 23 ఫీట్ల గాంధీ గణేష్ మండలి గణనాథుడు



పూలాంగ్ కాలనీలో శివపార్వతి గణేష్ మండలి వారి బాల వినాయకుడు

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఆసక్తి, అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ (ఆన్‌లైన్) ద్వారా ఈ నెల 21నుంచి 24వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, 21నుంచి 25వరకు వెబ్ ఆప్షన్స్ ఇవ్వచ్చని ఆయన తెలిపారు. డిచ్‌పల్లి డిగ్రీ కాలేజ్‌లో బీఏ (ఇంగ్లీష్ మీడియం)లో 60 సీట్లు, బీకాం (సీఏ) 60 సీట్లు, బీఎస్సీ (లైఫ్ సైన్స్)లో 60 సీట్లు, బీఎస్సీ (ఫిజికల్ సైన్స్)లో 60 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	56,240	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	35	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	35	60
బీరకాయ	30	50	దోసకాయ	25	50
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	18	40
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	35	60
పాలకూర	70	90	కరివేపాకు	40	60
మెంతికూర	60	85	చామగడ్డ	30	50
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	25	50			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 జవాన్(తెలుగు)- 10.30
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి-1.35,7.25
మార్క్ ఆంటోని(తెలుగు)-4.30, 10.30

స్క్రీన్-2 మార్క్ ఆంటోని(తెలుగు)- 1.25, 7.30
జవాన్(తెలుగు)-4.20

స్క్రీన్-3 మార్క్ ఆంటోని(తెలుగు)-10.30
జవాన్(హిందీ)- 1.25,7.20, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15

స్క్రీన్-2 చాంగులే బంగారురాజా-12.00
బిచ్చగాడు(తెలుగు)-2.50
జవాన్(తెలుగు)- 5.40
జవాన్(హిందీ)-9.15

స్క్రీన్-3 రామన్న యూత్(తెలుగు)-12.50
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)-3.35,10.10
ఖుషి(తెలుగు)- 6.45

స్క్రీన్-4 మార్క్ ఆంటోని(తెలుగు)-10.25, 7.00
ది నన్-2(ఇంగ్లీష్)- 1.35
చాంగులే బంగారురాజా-4.10,10.10

దేవి మార్క్ ఆంటోని

నటరాజ్ జవాన్(హిందీ)

లలితామహల్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి

విజయ్ జవాన్(తెలుగు)